


www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 28, మే 2024 పేజీలు : 4

# బ్యాలెట్ పెట్టల రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలి

**ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా టేకులపల్లి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను (251,252) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించి, అక్కడ ఉన్న ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత శాతం పోలింగ్ నమోదు అయింది, ఇంకా ఎంత శాతం నమోదు కావాల్సి ఉన్నది అన్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కి భోజనం, ఇతర సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పోలింగ్ విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పెట్టల రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట టేకులపల్లి తాసిల్దార్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

● భద్రాద్రి కొత్తగూడెంజిల్లా /కొత్తగూడెం /అక్షరం న్యూస్



## గ్రామాల పునరావాసం కోసం..

# అన్ని వసతులు కల్పించాలి

■ నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కోసం తరలిస్తున్న గ్రామాలు ■ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్ మే 27(అక్షరం న్యూస్):** నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కోరి ఏరియాలోని గ్రామాల తరలింపుకు పునరావాసం కల్పించే గ్రామాల్లో కుటుంబాలకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ భవనంలోని విడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో గల సార్లపల్లి,కుడిచింతల బైలు,కొల్లం పెంట, కొమ్మన్ పెంట గ్రామాలను పెద్దకోత్త పల్లి సమీపంలోకి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గల గ్రామాలైన సార్లపల్లి కొల్లంపెంట కుడిచింతల బైలు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తమ గ్రామాలను జాతీయ పులుల సంరక్షణ అథారిటీ వారికి అప్పగించడం, ఆ గ్రామాల ప్రజల పునరావాసం కొరకు

మిగతా2 లో..

## రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే

# ఆమరణ నిరాహార దీక్ష చేస్తా..

**బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే**

మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్: మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని రాంపురం హై లెవల్ బ్రీడ్జి తక్షణమే నిర్మాణం చేపట్టాలని, లేని పక్షంలో,బ్రిడ్జి వద్దనే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టబోతానని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. గార్ల ప్రభుత్వ ఆస్పటల్ అనేక వ్యయ, ప్రయాసలకోర్చి 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేసినటువంటి హాస్పటల్ లో డాక్టర్లు,స్టాప్

మిగతా2 లో..



# గ్రామాల పునరావాసం కోసం..
# అన్ని వసతులు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన నష్టపరిహారం డబ్బురూపకంలో మరియు భూమి రూపకంలో అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెవిన్యూ భూమి అందుబాటులోకి లేకపోవడంతో భూచారం అటవీ ప్రాంతంలో నీ భూమి వారికి అప్పగించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు, ఫ్యామిలీని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని ఒక ఫ్యామిలీకి 15 లక్షల నష్టపరిహారం ఇవ్వనున్నట్లు, భూమి కావాలనుకున్న వారికి భూమిని ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రం కోసం కేటాయించిన ప్రాంతా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అందుకు కావలసిన నిధులు అటవీ శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు . గ్రామ ప్రజల ప్రతిపాదనలను కలెక్టర్ సానుకూలం గా విన్నారు . అనంతరం సంబంధిత శాఖ అధికారులకు వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేసించినారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు పనులపై గ్రామ ప్రజల సంతృప్తి వ్యక్తం చేసి పునరావాసనికి తరలి వెళ్లేందుకు అంగీకరించారు.గ్రామ ప్రజల పలు రకాల ప్రతిపాదనలను కలెక్టర్ ఈ సందర్భంగా అంగీకరించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకొంటూ పనులు త్వరగా పూర్తి చేయాలనిఅధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపి స్వచ్ఛందంగా తమ గ్రామాలను అప్పజెప్పిన ప్రజలకు వాళ్లకు అవసరమైన ఇళ్లను భూములను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు కుమార్ దీపక్, సీతారామారావు, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపి . జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇండ్లు కూల్చిన ఘటనపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 27 అక్షరం న్యూస్:** మండలంలోని నాగేపల్లి ప్రధాన చౌరస్తా వద్ద ముందస్తు సమాచారం లేకుండా పోలీసు బాలగాలతో అక్రమంగా ఇండ్లను కూల్చిన ఘటనపై సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని అడ్డు పెట్టుకుని బీఆరెస్ నాయకున్ని అయిన నాపై రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా కనీసం మార్కింగ్ ఇవ్వకుండా నోటీసు గానీ ముందస్తు సమాచారం గాని లేకుండా ఏకంగా ప్రోక్లైన్ తో ఇండ్లను కూల్చి వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్కింగ్ ఇస్తే తామే స్వచ్ఛందంగా తొలగిస్తామని చెప్పినా వినకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని, ప్రొటెక్షన్ కోరిన ఆర్ అండ్ బీ అధికారులు లేకుండా ఎలా కూలుస్తారని పోలీసులను అడిగినా తమను గేంటేసి ఇండ్లు కూల్చారని తెలిపారు. ఈ విషయంగా కలెక్టర్ తో పాటు మానవ హక్కుల సంఘం, లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని, హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట రత్నాపూర్ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, సెంటినరీకాలనీ బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్ ఉన్నారు.

## గెలిచే ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రజా సేవకు అంకితం అవ్వాలి...

**- జీ సక్రు సిపిఐ (ఎమ్ -ఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి...**

**మహబూబాబాద్ /గార్ల /మే 27/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలో బాలికల పాఠశాల లో తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం,న్యూ డెమోక్రసీ పార్టీ గార్ల మండల కార్యదర్శిజీ.సక్రు మాట్లాడుతూ, గార్ల మండల పట్టభద్రులు తమ ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా,ఎక్కువ శాతంలో వినియోగించుకోవడం ఆనందదాయకమని అన్నారు.పట్టభద్రులు ఓటేసి గెలిపించుకునే ఎమ్మెల్సీ



లు రేపటి రోజున ఓటర్ల,ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేసి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో ముందుండి,చట్టసభల్లో ప్రజల హక్కులకై, పట్టభద్రుల హక్కులకై,అన్నీ రంగాల అభివృద్ధికై కొట్లాడాలని తెలిపారు.

## రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా..

(మొదటి పేజీ తరువాయి)

అనుకుంటున్నట్లుగా లేకపోవడం కూడా ఆమె విచారం వ్యక్తపరుస్తూ వెంటనే తగిన స్టాఫ్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు వెనక్కి మళ్లించవద్దని, ప్రభుత్వాన్ని డిమాండ్. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గార్ల పరిశీలనకు వచ్చిన సందర్భంగా అక్కడ ఉన్నటువంటి విలేకరులకు, బి ఆర్ ఎస్ మండల నాయకుల కార్యకర్తల సమక్షంలో మాట్లాడినారు.

# కనీసం మంచినీళ్లు అందించకపోవడం దురదృష్టకరమే..

**- కార్మికులకు మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సింగరేణి సంస్థదే**
**- రాజ్యాంగం అన్ని హక్కులు కల్పించిన విషయం గుర్తించుకోవాలే**
**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**





**రామగిరి (పెద్దపల్లి జిల్లా మే) 27 (అక్షరం) న్యూస్:** దేశానికి వెలుగులుఇచ్చే సింగరేణి కార్మికులకు మంచి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సింగరేణి సంస్థదేనని జిల్లా పరిషత్చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం రామగుండం –ఆర్జీ 3 పరిధిలోని రామగిరి మండలం సెంటనరీకాలనీలోని గోదావరి రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి మనిషి మంచిగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందని, అందులో నీళ్లు, గాలి, మంచి వాతావరణం కల్పించే బాధ్యతను కూడాపొందుపర్చు కున్నట్లు ఆయన తెలిపారు.అయితే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తమ రక్తాన్ని ధార పోసి బొగ్గును వెలికి తీసి దేశానికి వెలుగులు అందిస్తున్నారని, సింగరేణి సంస్థలకు వేల కోట్ల ఆదాయం సమకూర్చుతున్నారని ఆయన తెలిపారు. ఇన్ని కష్టాలు పడుతున్న సింగరేణి కార్మికులకు కనీసం మంచినీళ్లను సంస్థ అందించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంటనరీ కాలనీ ఒక పెద్ద కార్మికక్షేత్రమని,ఇక్కడ ఓసీ 2, ఏఎల్‌పీ గనుల్లో పనిచేసే కార్మికులు ఎక్కువగా ఉంటారని అన్నారు. అయితే రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను సింగరేణి సంస్థ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వేల కోట్లు లాభాలుగడిస్తున్న సంస్థ లాభాల వైపే చూస్తుంది కానీ అందుకు కారణమైన కార్మికుల కష్టాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్మిక కుటుంబాలకు మంచినీళ్లు అందిస్తున్నామని సంస్థ చెప్తోందని, కానీ ఇక్కడి ఫిల్టర్ బెడ్‌ను పరిశీలిస్తే కార్మిక కుటుంబాలకు బురదతో కూడి మడుగునీళ్లు అంది స్తున్నట్లు కనబడుతోందని ఆయన తెలిపారు. అధికారం లో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడిపోరాటం చేస్తామని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇక్కడకు వచ్చి ఫిల్టర్ బెడ్ పరిశీలించామని తెలిపారు.సింగరేణి ఆర్జీ 3 జీఎంతో పాటు అధికారులు హుటాహుటీన ఇక్కడకు వచ్చి ఫిల్టర్ బెడ్‌ను సందర్శించా లన్నారు. ఫిల్టర్ బెడ్‌ను బాగు చేయించి కార్మికులకు మంచినీళ్లు అందించి కార్మికుల కష్టాలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ పూజ సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపరమైన భాస్కర్, మేదరవైనా కుమార్ యాదవ్, ఎంపీటీసీ ధర్మల సంపత్, కొండవేనా ప్రభాకర్ యాదవ్, కొండవేనా సుధాకర్ యాదవ్, మారగోని వెంకన్న, చంద్రమౌళి,దామోదర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్నిపరామర్శించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రజా ప్రతినిధులు





**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/మే27(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో పిడుగుపాటుకు మృతి చెందిన డి లక్ష్మణ్(12) కుటుంబాన్ని ప్రజా ప్రతినిధులు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కె రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మల్లు రవి సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక సహాయాలను వచ్చే విధంగా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య, ఎంపిటిసి విజయలక్ష్మి, ప్రకాష్, బాల గౌడ్ తదితరులు ఉన్నారు.

ఫోటో రైట్ అప్1,2 మృతుని కుటుంబాన్ని పరమశిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థి ప్రజా ప్రతినిధులు.

# గ్రామపంచాయతీ ఆస్తులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి

**- పంచాయతీ అధికారి లత**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 27 అక్షరం న్యూస్:** ప్రతి గ్రామ పంచాయితీ యొక్క ఆస్తులను సమర్ధవంతంగా వినియోగం లోకి తేవాలని పంచాయతీ అధికారి లత అన్నారు.. సోమవారం రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి పల్లె ప్రకృతి వనం , క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామం, నర్సరీలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని 266 గ్రామ పంచాయితీ లు వాటి ముఖ్య ఆస్తులైన నర్సరీ లు , క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వణాలు, వైకుంఠ దామాలు గ్రామాల్లోని ప్రజలందరికీ ఉపయోగ పడేలా కార్యదర్శులు , ప్రత్యేక అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనియెడల అధికారులపై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి ఎం సమ్మిరెడ్డి , కార్యదర్శి సరిత , కారోబార్ అభి,సిబ్బంది పాల్గొన్నారు..















# విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి





**- హనుమకొండ జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కె. దామోదర్ రెడ్డి**

**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 27(అక్షరం న్యూస్):** ఖరీఫ్ పంట సాగుకు సిద్ధమవుతున్న రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కె. దామోదర్ రెడ్డి సూచించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం, విశ్వనాథకాలనీ, మాణిక్యపూర్, వంగర, గట్ల నర్సింగాపూర్, బొల్లోనిపల్లి, మల్లారం, రసూల్ పల్లి, వీర్లగడ్డ తండా గ్రామాల్లో విత్తనాల కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వదులుగా, తెల్ల గుడ్డ సంచులలో ఉన్న విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు చేయరాదని సూచించారు. సీల్డ్ ప్యాకెట్ లో ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలని, సంబంధిత దుకాణం నుండి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచి ఉంచాలని సూచించారు. వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, నాగరాజు, క్రిసోలైట్, ఆశాదీప్, కమలహాసన్, బిందు, పంచాయతీ కార్యదర్శులు సంపత్, వినయ్, వెంకటేష్, శ్రీనాథ్, రాజకుమార్, శ్రీనివాస్, సదానందం, రైతులు పాల్గొన్నారు.

# నేత్రదాత తాటికొండ లక్ష్మికి ఘనంగా సంస్మరణ సభ



**ఓదెల/ పెద్దపల్లి మే 26(అక్షరం న్యూస్ ):** ఓదెల గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మి 11వ రోజు సందర్భంగా నేత్రదాతకు ఘనంగా సంస్కరణ సభ నిర్వహించారు గత పది రోజుల క్రితం ఓదెలలో మరణించి నేత్ర దానం చేసిన తాటికొండ లక్ష్మి సంస్మరణ సభను , లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాలులో ,సదాశయ ఫౌండేషన్ ఓదెల మండల అధ్యక్షుడు డాక్టర్ కోంద్ర వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేత్రదాత తాటికొండ లక్ష్మికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ హాజరై నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు.,మరో అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను కుటుంబ సభ్యులు చీకట్ల మొండయ్య-అనసూయలకు అందజేసి ధన్యవాదాలు, తెలియజేశారుఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కృష్ణ వేణి-ఆదినారాయణ, లావణ్య -కృష్ణ,సరిత -శ్రీనివాస్,కార్తీక్ -ఝాన్సి, మనుమలు, మనుమరాండ్లు మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశ్వర్లు,అల్లం సతీష్,క్యాతం మల్లేశం,బాలసాని సంతోష్,భారత్ గ్యాస్ సత్యనారాయణ,నవీన్,వినోద్, క్యాతం ప్రసాద్, తుమ్మ మధు పాల్గొన్నారు.

# ఘనంగా జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 27 అక్షరం న్యూస్ :** రామగిరి మండలం సెంటినరి కాలనీ లోని లో ఐ ఎన్ టి యు సి కార్యాలయం( శ్రీ పాద భవనం) లో సోమవారం స్వాతంత్ర సమరయోధులు భారత తొలి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిసందర్భంగా రామగిరి మండలం అసంఘటిత కార్మికల అధ్యక్షులు ఉడుత శంకర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడి ఆయన మార్గంలోని నడవాలని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మి కుల జిల్లా జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి, అసంఘటిత కార్మికుల మండలం ఉపాధ్యక్షుడు మల్లూరి మల్లారెడ్డి, బేగంపేట్ సీనియర్ నాయకుడు మాదాసి శ్రీనివాస్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీధర్ వీణ,అసంఘటిత మహిళా కాంటాక్ట్ కార్మికురాలు పద్మ, శంకరమ్మ,పాల్గొన్నారు.

# తాటికొండ లక్ష్మికి నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/పెద్దపల్లి మే 26(అక్షరం న్యూస్)ం:** ఓదెల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చికట్ల మొండయ్య తల్లి 11వ రోజు సందర్భంగా హాజరై తాటికొండ లక్ష్మి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సుల్తానాబాద్ నాయకులు మునిపాల ప్రకాశ రావు పెద్దపల్లి నాయకులు వేముల రామ్మూర్తి జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆకుల మహేందర్ బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి బోడ కుంటి శంకర్ కట్కూరు సమ్మిరెడ్డి చింతం కుమారస్వామి అంకం రమేష్ అల్లం సతీష్, శ్రీనివాస్ ఉన్నారు

## రాయలకు నామ ఘన నివాళి...

- నిబద్ధత గల నాయకుడు రాయల..
- రైతు సేవలో తనదైన ముద్ర..
- రాయల వెంకట శేషగిరిరావుకు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళి..



**ఖమ్మం /తల్లాడ మే 27 (అక్షరంన్యూస్):** డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశ దిన కర్మ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్ల మెంట్ సభ్యులు నామనాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి ప్రజలకు చేసిన ఎనలేని సేవలను స్మరించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో పని చేసినప్పటి నుంచి రాయలతో తనకున్న అనుబంధాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. రాయల నిబద్దత గల రాజకీయ నాయకుడని కొనియాడారు. వివిధ పదవుల ద్వారా రాయల ప్రజలకు, ముఖ్యంగా రైతాంగానికి ఎంతో సేవ చేసి, తనదైన ముద్ర వేశారని అన్నారు. రాయల పార్టీకి ఎనలేని సేవలు అందిం చారని అన్నారు. ఎల్లప్పుడు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని కార్య కర్తలకు సూచించారు.



ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీలో చేరి.వివిధ పదవుల ద్వారా రాయల శేషగిరిరావు ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. చనిపోయేంత వరకు రైతు పక్షపాతిగా ఉంటూ రైతాంగ సమస్యలపై అలుపెరగనిపోరాటం చేశారని, రైతుల కోసం ఎంతో శ్రమించారని చెప్పారు. టీడీపీలో ఉన్న పుడు తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షునిగా రైతుల కోసం పాటుపడ్డారని చెప్పారు. డీసీసీబీ డైరెక్టర్ గా పని చేశారన్నారు. తర్వాత 2019 నుంచి 2023 వరకుడీసీఎంఎస్ చైర్మన్ గా పని చేసి, ప్రజలకు ఎనలేని సేవలు అందించిన నేత రాయల అని నామ కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆధ్యాంతం శ్రమించిన నాయకుడని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శేషగిరిరావు చనిపోయిన రోజు కూడా అంత్యక్రియల్లో స్వయంగా పాడె మోసి, కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

